క్లుప్తంగా

క్రికెట్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు

ఉంగుటూరు: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో చైతన్య నింపేందుకే క్రికెట్టు పోటీలు నిర్వహిస్తున్నట్లు లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మెన్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం నారాయణపురంలో 5రోజులు నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. సర్పంచి దిడ్ల అలకానంద, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి, ఉప్పాకపాడు ఎంపీటీసీ ఇంటి మంగరాజు, అడవికొలను ఎంపీటీసీ నిమ్మల దొరబాబు, పి. కృష్ణంరాజు, చింతలపాటి బాసిరాజు, పందిరాంబాబు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో పత్తేపురం విద్యార్థి

నిడమర్రు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఏపీ ప్రభుత్వం జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పత్తేపురం జెడ్పీస్కూల్ విద్యార్థి పాత్తూరి మురళీకృష్ణ వర్మ ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం టీవీ రామకృష్ణ తెలిపారు. ఏలూరులో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా విజేత మురళీకృష్ణ వర్మకు అభినందన పత్రంతోపాటు రూ.7 వేలు నగదు బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా మురళీకృష్ణ వర్మను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంఈవో పి. శేషు తదితరులు అభినందించారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



భీమడోలులో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులోని మసీదు కమిటీ అధ్యక్షుడు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హసేనా ఆధ్వర్యంలో జరిగిన పవిత్ర రంజాన్ పురస్కరంచుకుని శుక్రవారం రాత్రి ముస్లిం మత పెద్దలు, నాయకులతో కలిసి ఆయన ఉపవాస ప్రార్ధనలు చేసారు. ఇమామ్ దిల్షాద్ చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో వాసుబాబు పాల్గొన్నారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం పెద్దలు, నాయకులతో కలిసి వాసుబాబు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.మసీదు కమిటి అధ్యక్షుడు, వైసీపీ నేత షేక్ హసేనా ఆధ్వర్యంలో మత పెద్దలు మసీదు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, షాదీఖానాను నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని, కబేళా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వాసుబాబును కోరగా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, నిధులు మంజూరుకు నా వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం వాసుబాబును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు, పోలసానిపల్లి సర్పంచులు పాము సునీతామాన్‌సింగ్, షేక్ రహీమాబేగం హసేనా, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, ఎంపీటీసీ ఆజామ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మసీదు కమిటి ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే గ్రామ సభల లక్ష్యం

భీమడోలు: గ్రామాల్లోని సమస్యల పరిష్కారమే చట్టబద్ధ గ్రామసభల లక్ష్యమని భీమడోలు ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్ అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభలు నిర్వహించారు. భీమడోలు జరిగిన గ్రామ సభకు సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్ పాల్గొని ప్రసంగించారు. తొలుత గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్నిగుండ ప్రవేశం

దెందులూరు: గాలాయగూడెంలోని నాగాశ్వని అమ్మవారి ఉత్సవాల్లో శుక్రవారం అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమ్మవారి ఆలయ చైర్మన్ పూజారి అన్నవరం, దుర్గ దంపతులు, ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనేక ప్రాంతాల నుంచి అగ్నిగుండ ప్రవేశ ఘట్టాన్ని తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అమ్మవారి ప్రతిమను తీసుకుని అగ్నిగుండ ప్రవేశం చేశారు. వెనువెంటనే మొక్కుకున్న భక్తులు, గ్రామస్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన

ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబు

ఉంగుటూరు: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం కైకరం, ఉంగుటూరులో నిర్వహించిన అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో వాసుబాబు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వాసుబాబు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంబేత్కర్ యువజన సంఘం ఆధ్వర్యం నిర్వహించిన ఈ సభలో మహిళలకు చీరలు, వృద్ధులకు లుంగీలు, కండవాలు వాసుబాబు చేతులు మీదుగా పంపిణీ చేశారు. వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, నాయకుడు కాలి మంగన్న తదితరులు ఆధ్వర్యం వహించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాలగోపి, వీవర్సు జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనే నిజమైన నివాళి

గణపవరం: అంబేడ్కర్ ఆశయసాధనే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళులని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం సంతమార్కెట్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, ఎంపిపి అర్ధవరం రాము, సర్పంచ్ మూర అలంకారంభాస్కరరావు, గణపవరం, నిడమర్రు మండలాల



ఉంగుటూరు దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



గుండుగొలనులో రక్తదానం చేస్తున్న ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు

వైఎస్సార్‌సిపి కన్వీనర్‌లు దండు రాము, సంకు సత్యకుమార్, పార్టీ నాయకులు నన్నేటి మోహన్, ఉండి అంతిర్వేది, మహ్మద్ ఖాదర్‌ఖాన్, చింతలపాటి కాశీ, లచ్చిరెడ్డి నాని పాల్గొన్నారు.

మండల కులవివక్ష వ్యతిరేక పోరాటసమితి అధ్యక్షుడు చిన్నం నాగేశ్వరావు, ఎంపీపీ ఆధ్వర్యంలో అర్ధవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి సంతపాకలలో పేదలకు కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు.

పిప్పర శాఖ గ్రంథాలయం, కాశిపాడు ఆర్‌బీకేలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు జంపన పద్మావతిరమేష్‌రాజు, సర్పంచ్ కోట నాగేశ్వరరావు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్లు పాల్గొన్నారు.

యువత భాగస్వాములు కావాలి

భీమడోలు: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధనలో యువత భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. పాత అంబర్‌పేటలో బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాన్ని శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు, పిచ్చెటి నాగు, అక్కిరెడ్డి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవాలు

భీమడోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాలు మండల వ్యాప్తంగా వాడవాడలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుండుగొలనులో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, యువకుడు కర్రి దిలీప్‌కుమార్‌తో పాటు 28 మంది రక్తదానం చేసారు. మాజీ ఎంపీపీ శిరిబత్తిన కొండబాబు, ఎంపీటీసీ నత్తా నాగిని నరసింహులు, వగ్వాల అచ్యుతరామారావు, గొటికల మురళీ, కేవీపీఎస్ మండల కన్వీనర్ టి.సుమన్‌బాబు పాల్గొన్నారు. భీమడోలు, ఆర్జావారిగూడెంలోని నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఎంపీటీసీ ఆల్తి గోపి పాల్గొన్నారు.పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్ తదితరులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. భీమడోలు కోర్టులో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. తహసీల్దార్ షంషూద్దీన్, ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో, అన్నేవారిగూడెంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

ఉంగుటూరు: గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ సామాజిక భవనంలో సభలో జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు పాల్గొన్నారు. అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. సర్పంచి బండారు సింధు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాయకులు కొండ్రెడ్డి ర్వేశ్వరావు, ఉపసర్పంచి పాతూరి జగదీష్, ఈవోపీఆర్డీ షంషుద్దీన్ పాల్గొన్నారు. ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వెంకటరమణ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, డీటీ పోతురాజు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గంటశ్రీలక్ష్మి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఎ.గోకవరంలో సర్పంచి మిద్దే సత్యవతి, ఎంపీటీసీ దేవదాసు విజయనిర్మల, తల్లాపురంలో సర్పంచి పసుపులేటి నర్సింహరావు, ఉంగుటూరులో సర్పంచి బండారు సింధు పాల్గొన్నారు.

మహనీయుడు బీఆర్ అంబేడ్కర్

దెందులూరు: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహనీయుడని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్ అన్నారు. శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి తేరా ఆనంద్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిళ్ళెం శ్యాంతంబి, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గొల్ల కిరణ్, సర్పంచ్ కొరపాటి ప్రభుదేవ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జోగన్నపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు నిట్టా గాంధీ, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు నిట్టా గంగరాజు, పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, ముప్పవరం సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, ఉపసర్పంచ్ ముకుందరావు పాల్గొన్నారు. అలుగులగూడెంలో అంబేడ్కర్ యూత్ సభ్యులు వాహనాలతో దెందులూరు మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోతునూరులో సర్పంచ్ బోదుల స్వరూప్, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో, దోసపాడులో అంబేడ్కర్ యూత్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో, కొవ్వలి వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కాటి సుధాకర్, కొవ్వలి అంబేడ్కర్ విద్యార్థి, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో, వీరభద్రపురం గ్రామ పెద్దలు, యువత, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర ఆధ్వర్యంలో, గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో, నాగులదేవునిపాడులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో, దెందులూరులో గ్రామ దళితుల పెద్దలు, యువత ఆధ్వర్యంలో, ముప్పవరంలో సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. శ్రీరామవరంలో సర్పంచ్ కామిరెడ్డి నాని, రామారావుగూడెంలో ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, అంబేడ్కర్ యువజన సంఘం, దళిత పెద్దల ఆధ్వర్యంలో, చల్లచింతలపూడిలో గ్రామ దళిత పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో పెరుగ్గూడెంలో అంబేడ్కర్ యువజన సంఘం పెద్దల ఆధ్వర్యంలో అలుగులగూడెంలో వార్డు సభ్యురాలు కాండ్రు ప్రసన్నకుమారి, రవికుమార్, దళిత యువత ఆధ్వర్యంలో, సానిగూడెంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షులు ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జోహార్లు అర్పిస్తున్న పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి

ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవం

పెదపాడు: స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పెదపాడు మండల విద్యాశాఖాధికారి సబ్బితి నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొణికి గ్రామంలో నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, సాధం కిశోర్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వట్లూరు గేట్ సెంటర్‌లో అంబేడ్కర్ జయంత్యుత్సవంలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, గుజ్జుల నవీన్, డీవీ సుబ్బారావు, గెడ్డం సుధీర్ పాల్గొన్నారు. అప్పనవీడులో మండల కన్వీనర్ అప్ప ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వమించిన కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత పాల్గొన్నారు. పెదపాడు మండలంలోని పాతముప్పర్రులో ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

గ్రామాల్లో అంబేడ్కర్‌కు ఘన నివాళి

పెదవేగి : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం పెదవేగి మండలం జగన్నాథపురం గ్రామం పెద్ద దళితవాడలో అంబేడ్కర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. మూడున్నర గంటల నుంచి భారీ ర్యాలీని ఏర్పాటు చేసి జగన్నాథపురం, జానంపేట, ప్రకాష్ నగర్ మీదుగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు ఎంపీటీసీ రాజప్రోలు చంద్రరావు, వెంప పండు, గోరింక బాబి, అద్దంకి లాజరు, రాజప్రోలు మోహన్ రావు, తలారి మోహన్దాసు గ్రామ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వంగూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీలి రూరు జోసఫ్, ఎంపీటీసీ గొంగటి మరియమ్మ ప్రేమచంద్, ఉప సర్పంచ్ జలగం రామ్మోహనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేసన సతీష్, పచ్చ శంకర్, అంబేడ్కర్ యూత్ పాల్గొన్నారు. దుగ్గిరాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర నాగ మల్లేశ్వరరావు, కొల్లూరు రామక్రిష్ణ , కొడపల్లి రాజేంద్రప్రసాద్, దళిత నాయకులు డేవిడ్ పాల్గొన్నారు. నడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో గొట్టేటి స్టాలిన్ మాదిగ పాల్గొన్నారు. రాయన్నపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి, ఉప సర్పంచ్ పులపాక గాంధీజీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి పసుపు రంగుపై ఆగ్రహం



ఎమ్మెల్యే కార్యాలయంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్

- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు చేయాలి
- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా



అంబేడ్కర్ విగ్రహానికి పసుపు రంగు వేసిన దృశ్యం

దెందులూరు: ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జోగన్నపాలెంలో పసుపు రంగు వేయడం దుర్మార్గమైన చర్య అని అత్యంత హేయమైనదని వెంటనే పసుపు రంగును తొలగించాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, నియోజకవర్గంలోని దళిత సర్పంచులు, దళిత సంఘాలు, పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు. శుక్రవారం దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటివరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎక్కడా పసుపురంగు వేయలేదని, ఒక్క జోగన్నపాలెంలోనే ఆయన జయంతి రోజున పసుపు రంగు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. టీడీపీ నాయకులకు ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని, ఏం చేయాలో తెలియక అయోమయ స్థితిలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని పసుపు రంగు వేసిన వారిని, వేయించిన వారిని గుర్తించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పసుపు రంగు వేసిన విషయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు ఫోటోలతో సహా తెలియజేశామన్నారు. జోగన్నపాలెం సర్పంచ్‌ను హెచ్చరిస్తున్నామని విగ్రహానికి పసుపు రంగు తొలగించకపోతే సర్పంచ్ ఇంటిని ముట్టడిస్తామని జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్ స్పష్టం చేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గొల్ల కిరణ్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు పిళ్ళెం శ్యాం తంబి, సర్పంచ్ కూరపాటి ప్రభుదేవ, పార్టీ మండల ఎస్సీ నాయకులు నిట్టా గంగరాజు, కుర్మా ప్రకాష్ తదితరులున్నారు.

ప్రజలందరి సంక్షేమం కోసమే 'జగనన్నే మా భవిష్యత్తు'



కేఎస్ పురంలో సర్వే చేస్తున్న కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం

దెందులూరు: ప్రజలందరి సంక్షేమం, సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టినట్టు వైఎస్సార్‌సీపీ దెందులూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తొత్తడి వేదకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అన్నారు. శుక్రవారం దెందులూరులో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, పార్టీ నాయకులు తొత్తడి కృష్ణ, ఐనంపూడి రాము, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వివిధ అంశాలపై సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేయడంతో జగనన్న స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. సీతంపేటలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, ఎంపీటీసీ పులవర్తి వరమణి, పులవర్తి సంతోష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), గృహసారథులు, వలంటీర్లు, నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామవరంలో పార్టీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, గృహసారథులు, వలంటీర్లు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గోపన్నపాలెంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి, ఉపసర్పంచ్ హేమసాగర్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు సర్వే నిర్వహించారు. జోగన్నపాలెంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ, జెడ్పీటీసీలు నిట్టా లీలానవకాంతం, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దెందులూరు: కొమిరేపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సతీష్ కుటుంబ సభ్యులకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఏలూరు పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులవర్తి సంతోష్, మాలమహనాడు జిల్లా అధ్యక్షుడు గొల్ల కిరణ్ ఎంపీటీసీ పులవర్తి వరమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు యర్రం దిలీప్, శ్రీను, స్కూల్ విద్యాకమిటీ చైర్మన్లు పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం

నిడమర్రు: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం పెదనింద్రకొలనులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తగిన పరిష్కారాలు అధికారులకు సూచిస్తూ ముందుకు సాగింది. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా మీ ఇంటికి వస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ఆదరిస్తున్న ప్రజలతో ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా చెప్పగలుగుతున్నాం అంటే అందుకు గల కారణం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనే కారణమన్నారు. వైఎస్సార్ సీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలు తిప్పికొడుతూ వాస్తవాలు ప్రతి ఒక్కరికీ సవివరంగా వివరించాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు.



పెదనింద్రకొలనులో జగనన్నే మా భవిష్యత్తులో లబ్ధిదారుల ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

గడప గడపలో సంతోషం

ఏగడపకు వెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన కుటుంబాలు ఎంతో ఆనందంతో వాళ్ల సంతోషాన్ని తమతో పంచుకుంటున్నారన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీరు బాధ్యతయుతంగా పనిచేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. ఏపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టాలన్నారు. ముందుగా గ్రామంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సొసైటీ అధ్యక్షులు దాట్ల శివ వర్మ, సర్పంచ్‌లు ముగ్గళ్ల యాకోబు, పుప్పాల మేరీ, గణసల కృష్ణకుమారి, వంజరపు సత్యనారాయణ, ఓగిరాల ప్రభాకరరావు, పొట్నూరి ఉమా, దాసే ఝాన్సీ, కూనపు రాజు బుజ్జి, ముదునూరి త్రివేణి, వైస్ ఎంపీపీ బండి రమణ, సమయం వీరరాఘవులు, ఎంపీటీసీలు చినమిల్లి నరసిహమూర్తి, గ్రామపార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు, ధనుకొండ బుజ్జి తదితరులున్నారు.